

త్వరలో.. ఇంటింటికి కుళాయిలు

2

17వ వసంతంలోకి

నేటి దినపత్రిక

# సూర్య

ఎన్టీఆర్ - కృష్ణా

శనివారం 2 డిసెంబర్ 2023 పేజీలు 8

# ఆడపిల్లలు ఆడుపులులుగా మారాలి



- క్రీడా మంత్రిగా నా జీవితంలో ఇదొక సంతోషకరమైన రోజు
- క్రీడల పట్ల ఆసక్తి, యువత పై నమ్మకం ఉన్న వ్యక్తి జగన్ మోహన్ రెడ్డి
- క్రీడలు, యువజన శాఖ మంత్రి ఆర్. కె రోజా
- "ఆడుదాం ఆంధ్రా" రాష్ట్ర చరిత్రలోనే అతిపెద్ద క్రీడా సంబరం
- చరిత్రలో మొట్టమొదటి సారి ఈ ముందడుగు వేసింది జగన్ మాత్రమే
- శాప్ ఛైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డి

**విజయవాడ బ్యూరో, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యువత కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఆడుదాం ఆంధ్రా' కార్యక్రమ వివరాలను తెలియజేస్తూ క్రీడా శాఖ మంత్రి ఆర్కే రోజా, శాప్ ఛైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డి 'ఆడుదాం ఆంధ్రా' ప్రోమో, బ్రోచర్ ను ఆవిష్కరించారు. శుక్రవారం విజయవాడలోని ఇందిరా గాంధీ స్టేడియంలో శాప్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి రోజా మాట్లాడుతూ 'ఆడుదాం ఆంధ్రా' కార్యక్రమ వివరాలను వెల్లడించారు. ప్రజల్లో ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడం, యువత ప్రతిభను గుర్తించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరింత ప్రోత్సహించేందుకు సిద్ధం చేసిన వేదికే 'ఆడుదాం ఆంధ్రా' అని పేర్కొన్నారు. ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం కింద రాష్ట్ర వ్యాప్తంగా 51 రోజుల్లో 3 లక్షల మ్యాచ్ లు, అంటే 15,004 గ్రామ,వార్డు సచివాలయాల్లో 1.5 లక్షల మ్యాచ్ లు, 680 మండలాల్లో 1.42 లక్షల మ్యాచ్‌లు, 175 నియోజకవర్గాల్లో 5,250 మ్యాచ్‌లు, 26 జిల్లాల్లో 312 మ్యాచ్‌లు, రాష్ట్రస్థాయిలో 250 మ్యాచ్ లు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

## క్రీడల్లో ఆడపిల్లలు ఆడుపులులుగా మారేలా "ఆడుదాం ఆంధ్రా"ను సద్వినియోగం చేసుకువాలి : మంత్రి రోజా

"క్రీడా మంత్రిగా నా జీవితంలో ఇదొక సంతోషకరమైన రోజు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ ఏ సీఎం ఆడుదాం ఆంధ్రా వంటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టలేదు. క్రీడల పట్ల ఆసక్తి, యువత పై నమ్మకం ఉన్న వ్యక్తి జగన్ మోహన్ రెడ్డి. చరిత్రలో కనీవినీ ఎరుగని కార్యక్రమం ఇది. సీఎం జగన్ మోహన్ రెడ్డి ఆలోచనలను కార్యరూపం దాల్చడంలో మేం అదృష్టవంతులం. 72 గంటల్లో 5 లక్షల మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఇంతమంచి అవకాశం మళ్లీ వస్తుందో లేదో ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలి. కోటి మంది వరకూ రిజిస్ట్రేషన్స్ చేసుకుంటారని భావిస్తున్నాం.

మిగతా 2లో



సంక్షేమం, అభివృద్ధి

## ప్రదానం

మేయర్ రాయన భాగ్యలక్ష్మి

7

## మనోధైర్యంతో ఉండండి



- భవిష్యత్తుకు బంగారు బాటవేస్తాం..
- ఉన్నత విద్యా ఉపాధి అవకాశాలు కల్పిస్తాం..
- జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీ రావు

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** తల్లిదండ్రులను కోల్పోయిన మీరు ఆనాధులు కారని మీ అందరుకు మేము అండగా ఉండి భవిష్యత్‌కు బంగారు

మిగతా 2లో...



## పేదల జీవితాల్లో వెలుగులు

- రాష్ట్రంలో 35 లక్షల మందికి ఇళ్ల స్థలాలు
- పేదల పక్షపాతిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి
- ఎమ్మెల్యే అనిల్ కుమార్

వివరాలు 2లో...

# గ్రీన్ మొబిలిటీపై ఎస్ఎఐసీ మోటార్, జేఎస్డబ్ల్యూ గ్రూప్ జాయింట్ వెంచర్




**విజయవాడ, డిసెంబర్ 1, మేజర్ న్యూస్ :** ఎస్ఎఐసి మోటార్, దాదాపు 110 బిలియన్ల డాలర్ల వార్షిక ఆదాయం, 100 కంటే ఎక్కువ దేశాలలో ఉనికిని కలిగి ఉన్న గ్లోబల్ ! ఫార్చ్యూన్ 500 కంపెనీ, విభిన్న వ్యాపారాలలో 23 బిలియన్ల డాలర్ల ఆదాయాలతో భారతదేశపు ప్రముఖ ప్రపంచ వ్యాపార సమ్మేళనాల్లో ఒకటైన జెఎస్ డబ్ల్యూ గ్రూప్ వ్యూహాత్మక జాయింట్ వెంచర్లోకి ప్రవేశించాయి. భారతదేశంలో ఎంజి మోటార్ యొక్క ట్రాన్స్ఫర్మేషన్, వృద్ధిని వేగవంతం చేసే లక్ష్యంలో భాగంగా లండన్లోని ఎంజి కార్యాలయంలో వాంగ్ జియావోకియు, ప్రెసిడెంట్,ఎస్ఎఐసి, పార్థ్ జిందాల్, జెఎస్డబ్లు గ్రూప్, షేర్ హెూల్డర్ ఒప్పందం, షేర్ కొనుగోలు, షేర్ సబ్స్క్రిప్షన్ ఒప్పందంపై సంతకం చేశారు.ఎస్ఎఐసి మోటార్, జెఎస్డబ్ల్యూ గ్రూప్ ఆటోమొబైల్స్, కొత్త టెక్నాలజీ రంగంలో వనరులను ఒకచోట చేర్చడం ద్వారా వ్యూహాత్మక సినర్జీలను సృష్టిస్తాయి. జాయింట్ వెంచర్ స్థానిక సోర్సింగ్ను పెంపొందించడం, ఛార్జింగ్ మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం, ఉత్పత్తి సామర్థ్యాన్ని విస్తరించడం గ్రీన్ మొబిలిటీపై దృష్టి సారించి విస్తృత శ్రేణి వాహనాలను పరిచయం చేయడం వంటి పలు కొత్త కార్యక్రమాలను కూడా చేపట్టనుంది. ఒప్పందం ప్రకారం, సంతకం చేసిన జెఎస్డబ్ల్యూ భారతీయ జెవి కార్యకలాపాలలో 35% వాటాను కలిగి ఉంటుంది.ఎస్ఎఐసి భారతీయ వినియోగదారుపై తిరుగులేని దృష్టితో అద్భుతమైన మొబిలిటీ పరిష్కారాలను అందించడానికి అధునాతన సాంకేతికత, ఉత్పత్తులతో జాయింట్ వెంచర్కు మద్దతునిస్తూనే ఉంటుంది.

వాంగ్ జియావోకియు, ప్రెసిడెంట్, ఎస్ఎఐసి మోటార్ మాట్లాడుతూ "ఆటోమొబైల్ వ్యాపారం ఒక ప్రపంచ పరిశ్రమ,, ఇతర సారూప్య పరిశ్రమల మాదిరిగానే, ప్రాప్యత, సహకారం దాని ఆరోగ్యకరమైన వృద్ధికి కీలకం.ఎస్ఎఐసి ఎల్లప్పుడూ 'విన్-విన్ కోపరేషన్' విధానానికి కట్టుబడి ఉంటుంది, అదే సమయంలో మా ప్రధాన సామర్థ్యాలను స్థిరంగా మెరుగుపరచడంతో పాటు మా ఉత్పత్తిఅమ్మకాల స్థాయిని విస్తరిస్తుంది. పెరుగుతున్న భారతీయ ఆటోమోటివ్ మార్కెట్లో, మా వినియోగదారుల కోసం గ్రీన్, చురుకైనమొబిలిటీ ఉత్పత్తులు, సేవలను రూపొందించడంలో, మార్కెట్ అవకాశాలను చేజిక్కించుకోవడంలో, మా ఉత్పత్తుల యొక్కబ్రాండ్ ప్రభావాన్ని, మార్కెట్ వాటాను నిరంతరం విస్తరించడంలో, భారతదేశంలో ఎంజి కోసం గొప్ప విజయాన్ని సాధించడంలో భాగస్వాములు ఇద్దరూ కలిసి ఉత్తమ ఆవిష్కరణలను తీసుకురావడానికి కలిసి పని చేస్తారు."జెఎస్డబ్ల్యూ గ్రూప్ నుండి పార్థ్ జిందాల్ ప్రకారం, "ఎస్ఎఐసి మోటార్ మా వ్యూహాత్మక భాగస్వామ్యం, గ్రీన్ మొబిలిటీ సొల్యూషన్స్పై దృష్టి సారించి భారతదేశంలో ఎంజి మోటార్ కార్యకలాపాలను అభివృద్ధి చేయడం, మరింత గొప్పగా మార్చడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. జాయింట్ వెంచర్ యొక్క ముఖ్య దృష్టి కేంద్రాలలో ఒకటి ఇవి పర్యావరణ వ్యవస్థ అభివృద్ధిని కొనసాగించడం, ఈ రంగంలో అగ్రగామిగా ఉండటం.జెఎస్డబ్ల్యూను తమ ఎంపిక భాగస్వాములుగా ఎంచుకున్నందుకు మేము ఎస్ఎఐసి ఎంజి మోటార్లకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాము, అలాగే కలిసి భారతదేశపు అతిపెద్ద ఆటోమొబైల్ కంపెనీలలో ఒకదానిని నిర్మించడానికి ఎదురుచూస్తున్నాము. ఎంజీ బ్రాండ్ యొక్క గొప్ప చరిత్ర అందరికీ తెలుసు, భారతదేశంలో దాని విజయం గురించి కూడా అందరికీ తెలుసు. ఎస్ఏఐసీలో బలమైన ప్రపంచ భాగస్వామితో కలిసి ఈ బ్రాండ్, కంపెనీని ముందుకు తీసుకెళ్లగలగడం నిజంగా గౌరవం. మేము మా ప్రయాణాన్ని ప్రారంభించడానికి ఆసక్తిగా ఉన్నామన్నారు.



## ఆపదలో ఉన్న ప్రజలకు భరోసాగా మన జగనన్నే కావాలి



**నందివాడ, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్కి జగనన్న ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని రుద్రపాక గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఎంపీపీ పేయల ఆదాం, రుద్రపాక ఎంపీటీసీ గుత్తా సత్యనారాయణ చౌదరి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ ఆదాం మాట్లాడుతూ ప్రత్యక్ష పరోక్ష నగదు బదిలీలు ద్వారా4949 లబ్ధిదారులకు13 కోట్ల60 లక్షల రూపాయలు లబ్ధి చేకూరిందని, అభివృద్ధి కార్యక్రమాల ద్వారా మరొక1కోటి 55 లక్షల రూపాయలుతో కలిపి సుమారు15 కోట్ల రూపాయల లబ్ధి చేకూరిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ సీపీ సీనియర్ నాయకులు కందుల నాగ రాజు,గూడపాటి వెంకటేశ్వరరావు,మండల సచివాలయాల కన్వీనర్ దేశి రెడ్డి రామ్మోహన్ రెడ్డి,పిన్నమసెట్టి దివాకర్, యండా రాము, మండలంలో గల వివిధ ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు మండల అధికారులు, నందివాడ ఎంపిడిఓ వివిఎస్.నాగేశ్వరరావు,ఇఓపిఆర్డి శ్రీనివాసరావు పంచాయితీ సెక్రటరీ జన్ను ఈశ్వరి కుమారి సచివాలయం సిబ్బంది,గ్రామ వాలంటీర్స్, పంచాయతి సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది గృహ సారథులు వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## కొండ్రు శ్యామ్ కేసులో బెయిల్ పిటిషన్ డిస్మిస్

**నందిగామ, డిసెంబరు 1, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో సంచలనమైన కంచికచర్ల దళిత యువకుడు శ్యామ్ కుమార్ ఎస్సీ ఎస్టీ కేసులో సంబంధిత ఆరుగురు ముద్దాయిలు మచిలీపట్నంలోని కోర్టులో బెయిల్ దాఖలు చేసి ఉన్నారు. బాధితుడు శ్యామ్ కుమార్ తరఫున ప్రముఖ న్యాయవాది జైభీమ్ శ్రీనివాస్ చట్టపరమైన, న్యాయపరమైన వాదనలు మచిలీపట్నంలోని ఎస్సీ ఎస్టీ కోర్టులో వినిపించారు. సమాజంలో ఇలాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడిన ముద్దాయిలకు చట్టపరంగా, సామాజికపరమైన కోణంలో కూడా బెయిల్ ఇవ్వడానికి వీలులేదని కోర్టులో గట్టిగా చట్టపరమైన, న్యాయపరమైన వాదనలు వినిపించారు. వాదనతో ఏకీభవించిన మచిలీపట్నంలోని ఎస్సీ ఎస్టీ కోర్టు వారు ముద్దాయిలు దాఖలు చేసిన బెయిల్ డిస్మిస్ చేశారని న్యాయవాది శ్రీనివాస్ తెలిపారు.




## ఎయిడ్స్ పై అవగాహన ర్యాలీ

**మొవ్వ, మేజర్ న్యూస్ :** ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం పురస్కరించుకొని మొవ్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కూచిపూడి రోటరీ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రమైన మొవ్వ లో ఎయిడ్స్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ క్షేత్రయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఎయిడ్స్ నివారణ చర్యలు, తీసుకోవలసిన జాగ్రత్తలు పై విద్యార్థులకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎం వేదరాజ్ వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు నిహారిక భగవాన్ సి హెచ్ ఓ డి శంకర్రావు పీహెచ్ఎన్ శ్రీలక్ష్మి సూపర్వైజర్లు విజయకుమార్ విజయ కుమారి కూచిపూడి రోటరీ క్లబ్ అధ్యక్షులు కే రామాంజనేయులు రోటరీ సభ్యులు పి రమేష్ బాబు పలువురు సిబ్బంది ఆరోగ్య కార్యకర్తలు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## నేడు, రేపు ప్రత్యేక ఓటరు నమోదు ప్రచార దినోత్సవం

**నందిగామ, డిసెంబర్ 1, మేజర్ న్యూస్:** డిసెంబర్ 2 ( శనివారం) డిసెంబర్ 3 (ఆదివారం) తేదీలలో రాష్ట్ర ఎన్నికల సంఘం, జిల్లా ఎన్నికల అధికారి వారి ఆదేశములను అనుసరించి నందిగామ నియోజకవర్గం లోని అన్ని పోలింగ్ కేంద్రములలో ప్రత్యేక ఓటరు నమోదు ప్రచార దినోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆర్డిఓ సాయిబాబా తెలిపారు. శుక్రవారం పత్రిక ప్రకటన ద్వారా తెలుపుతూ ఆయా తేదీలలో అందరూ బి ఎల్ ఓ లు తమ పోలింగ్ కేంద్రాలలో ఉదయం 9 గం నుండి సాయంత్రం 5 గం ల వరకు అందుబాటులో ఉండి ఓటర్ల నుండి క్లెయిమ్స్ స్వీకరిస్తారు.జనవరి 1 2024 నాటికి 18 సంవత్సరముల వయసు నిండే యువతి యువకులు, అర్హత కలిగి ఇప్పటికీ ఓటరు గా నమోదు చేసుకొని వారు ఫామ్ 6 ను బి ఎల్ ఓ కు సమర్పించాలి.ఓటరు జాబితాలో అభ్యంతరాలకు సంభందించి 7,, ఓటరు జాబితాలో సవరణ, ఓటు బదిలీ కు సంభందిం 8 సమర్పించాలి. కావున నందిగామ నియోజకవర్గం ప్రజలు తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాలను ఆయా తేదీలలో సందర్శించి పైన తెలిపిన విధంగా తమ క్లెమ్స్ ను బి ఎల్ ఓ లకు ఇవ్వవలసినదిగా తెలిపారు.

## డీబీఎస్ బ్యాంక్ ఇండియా, వీసా, అమెజాన్లతో గోద్రెజ్ క్యాపిటల్ నిర్మాణ్ భాగస్వామ్యం

**విజయవాడ, డిసెంబర్ 1, మేజర్ న్యూస్ :** గోద్రెజ్ బ్రాండ్పై భారతీయ వినియోగదారుల విశ్వాసంతో 'నేషన్ బిల్డింగ్' అనే సిద్ధాంతంతో ముందుకు వెళ్తున్న గోద్రెజ్ క్యాపిటల్, దాని భాగస్వామ్య నెట్వర్క్ను గణనీయంగా విస్తరించడం ద్వారా తన నిర్మాణ్ ప్లాట్ఫారమ్పై పెద్ద ఎత్తున అంచనాలు పెట్టుకుంది. డీబీఎస్ బ్యాంక్ ఇండియా, వీసా, అమెజాన్ తదితర పరిశ్రమల ప్రముఖులతో భాగస్వామ్యాలు ఎంఎస్ఎంఈ యజమానులకు వృద్ధి అవకాశాలను అందించడంలో గోద్రెజ్ క్యాపిటల్ నిబద్ధతను నొక్కి చెబుతున్నాయి. ఈ భాగస్వామ్యాలు ఎంఎస్ఎంఈలను బలోపేతం చేయడానికి రూపొందించబడ్డాయి. వారి వ్యాపార ప్రయాణంలో విభిన్నమైన విలువ ఆధారిత సేవలు, సమగ్ర మద్దతును అందిస్తాయి. దాని నిబద్ధతకు నిదర్శనంగా, భారతీయ ఆర్థిక సేవల రంగం యొక్క డైనమిక్ ల్యాండ్స్కేప్లో ఎంఎస్ఎంఈల వృద్ధికి చురుగ్గా దోహదపడే దృష్టితో 13కు పైగా భాగస్వాములను చేర్చడానికి నిర్మాణ్ తన సహకార నమూనాను విస్తరించింది.

## యాక్సిస్ ఇండియా మాన్యుఫ్యాక్చరింగ్ ఫండ్ విడుదల

**విజయవాడ, డిసెంబర్ 1, మేజర్ న్యూస్ :** భారతదేశం యొక్క పెరుగుతున్న తయారీ థీమ్ యొక్క సామర్థ్యాన్ని ఉపయోగించుకునే ప్రయత్నంలో, వేగంగా అభివృద్ధి చెందుతున్న ఫండ్ హౌస్లలో ఒకటైన యాక్సిస్ మ్యూచువల్ ఫండ్, యాక్సిస్ ఇండియా మాన్యుఫ్యాక్చరింగ్ ఫండ్ను ప్రారంభించినట్లు ప్రకటించింది. తాజా ఆఫర్ భారతదేశ తయారీ థీమ్ను సూచించే ఓపెన్-ఎండ్ ఈక్విటీ పథకం. నిఫ్టీ ఇండియా మ్యానుఫ్యాక్చరింగ్ టీఆర్ఐకి అనుగుణంగా బెంచ్మార్క్ చేయబడుతుంది. ఈనెల 1వ తేదీన ఎన్ఎఫ్ఓ తెరవబడుతుంది. రాబోయే సంవత్సరాల్లో వృద్ధి చెందుతుందని భావిస్తున్న భారతదేశ తయారీ థీమ్ యొక్క సామర్థ్యాన్ని పెట్టుబడిదారులకు అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఎన్ఎఫ్ఓ ఈనెల15 వరకు తెరిచి ఉంటుంది.

## తరుముకొస్తున్న వాయుగుండం
### ఆందోళనలో రైతన్నలు

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారినట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. శని ఆదివారాల్లో తీవ్ర వాయుగుండంగా మారి తుఫానుగా మారే అవకాశం ఉన్నట్లు సోమవారం సాయంత్రం చెన్నై, మచిలీపట్నం మధ్య తీరం దాటే అవకాశం ఉందని, వాతావరణ శాఖ అధికారులు సూచిస్తున్నారు. శనివారం సాయంత్రం నుండి రాష్ట్ర వ్యాప్తంగా భారీ నుండి అతి భారీ వర్షాలు అక్కడక్కడ నమోదవుతాయని మత్స్యకారులు వేటకు వెళ్ళవద్దని, ఏపి విపత్తుల నిర్వాహణ సంస్థ హెచ్చరిస్తుంది. ఈ తరుణంలో రైతాంగం తీవ్ర ఆందోళనకు గురౌతున్నారు. నోటి కాడకి వచ్చిన పంట బంగాళఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో చేతికి అందకుండా పోతుందని దివి రైతాంగం ఆందోళన చెందుతున్నారు.

## ఇళ్ల నిర్మాణాలపై కమిషనర్ జయరాం సమీక్ష



**నందిగామ, డిసెంబర్ 1, మేజర్ న్యూస్ :** పురపాలక సంఘ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ డాక్టర్ ఎస్ జయరాం ఆధ్వర్యంలో నవరత్నాలు- పేదలందరికీ ఇల్లు కార్యక్రమము మెగా క్యాంపెయిన్ డ్రైవ్ లో భాగంగా అనాసాగారం లేఅవుట్, మునగచర్ల లేఅవుట్, హనుమంతుపాలెం టిడ్కోలేఅవుట్ స్థలములలో జరుగుచున్న ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గృహ నిర్మాణాల మెగా డ్రైవ్ లో భాగంగా ప్రభుత్వం వారు 8 వారాలలో 409 గృహాలను త్వరితగతిన పూర్తి చేయవలసినదిగా తెలిపారు.

ఇప్పటివరకు గృహ నిర్మాణాల పురోగతి, ఇంకను మొదలు కానీ గృహ నిర్మాణా లబ్దిదారులు అందరూ ప్రతి ఒక్కరూ వేగవంతంగా ఇంటి నిర్మాణం చేపట్టే విధముగా చేయాలనీ, ఎస్ హెచ్ జి లోన్లు తీసుకోని ఇం కను గృహ నిర్మా ణాలు చేయని లబ్దిదారులు త్వరిత గతిన పూర్తి చేయించవలసినదిగా ఆదేశించారు. ఈ కా ర్యక్రమంలో హౌసింగ్ ఏఈ ప్రసాద్, సచివాలయ, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## దస్తావేజులు పోయినవి

ఎన్టీఆర్ జిల్లా, నందిగామ మండలం, నందిగామ పట్టణం రామలింగేశ్వర నగర్ కాపురస్తులు పావులూరి శివరాం ప్రసాద్ తండ్రి ప్రకాశరావు సంబంధించిన లింకు దస్తావేజులు పోయినవి దస్తావేజు నెంబర్:2298/2018& 5010/2018&2301/2018 నెంబర్ గల దస్తావేజులు 4/10/2023వ తేదీన జిరాక్స్ నిమిత్తం నందిగామ విజయ టాకీస్ సెంటర్కు బైక్పై వస్తుండగా మార్గ మధ్యలో పోయినవి. సదరు దస్తావేజులు దొరికిన వారు 9393933633 సెల్ కు ఫోన్ చేసి అందజేయగలరు. తగిన పారితోషికం ఇవ్వబడును.

# అట్టహాసంగా వెనిగండ్ల రాము పుట్టినరోజు వేడుకలు







**నందివాడ మేజర్ న్యూస్:** గుడివాడ నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ నాయకులు వెనిగండ్ల రాము కి పలువురు ప్రముఖులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తెలుగు దేశం పార్టీ నాయకులు పిన్నమనేని బాబ్జి, యలవర్తి శ్రీనివాస్, గుడివాడ జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ బోరుగడ్డ శ్రీకాంత్ ఈ సందర్భంగా పిన్నమనేని బాబ్జి మాట్లాడుతూ గుడివాడ నియోజకవర్గ పేద ప్రజలకు రాము అనేక సేవాకార్యక్రమాలు చేస్తూ ప్రజల మధ్య ఉంటూ రాజకీయంగా ఉన్నత శిఖరాలు అధిరోహించాలని రానున్న రోజులలో తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వచ్చి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కాబోతున్నారనీ ఆశ భావాన్ని వ్యక్తం చేశారు. రాము అన్ని రకాలుగా అభివృద్ధి చెందాలని కోరుకుంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. ఈ సందర్భంగా యలవర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ పుట్టిన ఊరిపై అభిమానంతో గుడివాడ ప్రజలకు సేవచేయాలని రాము రావటం చాలా సంతోషాన్ని కలిగించిందన్నారు. గుడివాడ పట్టణంలో పేదప్రజలకు ఏ అవసరం వచ్చినా నేనున్నానని స్పందించి వారి అవసరాలు తీరుస్తున్న వ్యక్తి రాము అని అన్నారు. రాము చేస్తున్న సేవలను చూసి నేను కూడా ఆకర్షితుడను అయ్యానన్నారు. రానున్న రోజులలో రాము రాజకీయంగా ఉన్నత శిఖరాల ను అధిరోహించాలని కోరుకుంటున్నారన్నారు. అదేవిధంగా గుడివాడ రాజ బాపయ్య చౌకలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో వెనిగండ్ల రాము పుట్టినరోజు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గుడివాడ జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ మాట్లాడుతూ గుడివాడకు 20 ఏళ్ల నుంచి పట్టిన చీడ వదిలిపోవాలని రాము లాంటి మంచి వ్యక్తి ద్వారా మార్పును ఆశిద్దాం అన్నారు. త్వరలో రాము ఆశయం నెరవేరాలని కోరుకుంటున్నా మన్నారు. ఈ సందర్భంగా మజ్జి శ్రీనివాస్ మాట్లాడుతూ రాము పుట్టినరోజు గుడివాడ ప్రజలందరికీ ఒక పండుగ వాతావరణాన్ని తీసుకొచ్చిందన్నారు. పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతకై పాటుపడుతున్న రాముకి జనసేన పార్టీ తరఫున ధన్యవాదాలు తెలిపారు. జన్మభూమి రుణం తీర్చుకునేందుకు గుడివాడ నియోజకవర్గ ప్రజల కోసం అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న రాముకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రాము జన్మదిన పురస్కరించుకుని అట్లూరు బసవయ్య కళ్యాణమండపంలో ఉచిత కంటి వైద్య, రక్తదాన శిబిరాన్ని ఈ శిబిరం ద్వారా 4,800 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించి కళ్ళజోళ్ళు అందజేస్తామన్నారు. అనంతరం రాము రక్తదాన శిబిరంలో రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రక్తందానం చేయడం ద్వారా ఆపదలో ఉన్న వారి ప్రాణాలు కాపాడవచ్చనీ అన్ని దానాల్లో కన్నా రక్తదానం గొప్పదని ఆయన అన్నారు. ఈ రక్తదాన కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని వెనిగండ్ల రాము కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.





## చంద్రబాబుకి ఘన స్వాగతం పలికిన కొనకళ్ళ



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** తిరుమలలో వెంకటేశ్వర స్వామిని దర్శనం చేసుకుని విజయవాడకు విచ్చేసిన జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుకి కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ పార్లమెంట్ సభ్యులు కొనకళ్ళ నారాయణ రావు వారితో పాటుగా ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు నెట్టెం రఘురామ్, తెలుగుదేశం పార్టీ ముఖ్యనాయకులు ఘన స్వాగతం పలికారు.

## చంద్రబాబుకి ఘన స్వాగతం పలికిన రాష్ట్ర టీడీపీ రైతు నేతలు



**గన్నవరం, అక్టోబర్ 1, మేజర్ న్యూస్ :** తిరుమలలో వెంకటేశ్వర స్వామిని దర్శనం చేసుకుని విజయవాడకు విచ్చేసిన జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ని సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు, రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి చిరుమమిళ్ళ సూర్యం,రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వాహక కార్యదర్శి గుండపనేని ఉమా వరప్రసాద్, కార్యదర్శి వేములపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి మూల్పూరు సాయి కళ్యాణి, బాపులపాడు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దయాల రాజేశ్వరరావు, మాజీ జడ్పీటిసి సభ్యులు వేగిరెడ్డి పాపారావు తదితరులు హనుమాన్ జంక్షన్ అభయాంజనేయ స్వామి వారి దేవాలయంలో చంద్రబాబు నాయుడు పేరు మీద ప్రత్యేక పూజలు చేసి, వీరితో తీసుకువచ్చిన రైతు కండువాను చంద్రబాబుకు వేసి మెమెంటుతో ఘనంగా సత్కరించారు.

## చంద్రబాబుకు స్వాగతం పలికిన తంగిరాల సౌమ్య




**నందిగామ, డిసెంబర్ 1, మేజర్ న్యూస్:** తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దర్శనానంతరం గన్నవరం ఎయిర్పోర్ట్‌కు చేరుకున్న జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి తెదేపా నేతల బృందంతో కలిసి ఎయిర్పోర్టులో మర్యాదపూర్వకంగా మాజీ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు, వివిధ హోదాలో ఉన్న తెలుగు దేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దస్తావేజుల లేకర్ల సంఘానికి అధ్యక్షుడిగా మాడపాటి కిషోర్



**జగ్గయ్యపేట డిసెంబర్ 1 మేజర్ న్యూస్:** దస్తావేజులు లేఖరుల (డాక్యుమెంట్ రైటర్స్) సంఘ సభ్యులందరూ సీనియర్ లేఖరి అయినా చిల్లకంటి తాతయ్య అధ్యక్షతన సీనియర్ లేకరి అయిన చామర్తి శ్రీనివాసరావుని గౌరవాధ్యక్షుడు గా ఈ సర్వసభ్యుల సమక్షమున ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది., సభ్యుల ఆమోదంతో దస్తావేజులు లేఖరుల (డాక్యుమెంట్ రైటర్స్) సంఘానికి అధ్యక్షులుగా మాడపాటి కిషోర్, కార్యదర్శిగా మరువాడ ఉమా మహేశ్వరరావు, ట్రెజరర్ గజ్జి రమేశ్ లను ఏకగ్రీవం గా ఎన్నుకున్నారు.

# నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో పాస్టర్ల క్రిస్మస్ వేడుకలు





**నందిగామ, డిసెంబర్ 1, మేజర్ న్యూస్:** పట్టణంలోని పాత బైపాస్ రోడ్ లో గల షాలేము ప్రార్థనా మందిరంలో నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన నియోజకవర్గ క్రైస్తవ నాయకుల క్రిస్మస్ వేడుకల్లో శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రైస్తవ ప్రేమ, సహనం, సహోదరత్వం తదితర అంశాల పైన కట్టుబడి ఉందని ప్రతి క్రైస్తవ నాయకుడు ఈ సద్గుణాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. రాజకీయాలకు అతీతంగా క్రైస్తవ సేవలు ఉన్నాయని కొనియాడారు. ఏసుక్రీస్తు సువార్తను త్రికరణశుద్ధితో నేర్చుకొని మరొకరికి బోధిస్తే ప్రజల హృదయాలు పరివర్తనం చెందుతాయని చెప్పారు. ఆయన బోధనలు ఎప్పటికీ నిలిచి ఉంటాయని తెలిపారు.

ముందుగా దైవ సేవకులతో కలిసి ఎమ్మెల్యే ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన క్రిస్మస్ కేక్ ను కట్ చేశారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ని నాలుగు మండలాల దైవ సేవకులు, పాస్టర్లు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బొక్కా జార్జి ముల్లర్, సభ్యులు ఏజీపీ మట్టా ప్రసాద్, గంటా విజయ్ కుమార్, పాల్ శంకర్ రెడ్డి, హనోకు జకరయ్య, జయరాజు, విజయ్, శ్యాంపాల్ తదితరులు పాల్గొన్నారు.

# నాటి స్మృతులు ప్రజాభిమానం మరువలేను



## మచిలీపట్నం తొలి మహిళ మాజీ చైర్ పర్సన్ చలమలశెట్టి వెంకటలక్ష్మి

## మచిలీపట్నం ప్రజలు ఆదరాభిమానాలు ఎన్నటికీ మరువలేను

## బందరు అభివృద్ధిలో భాగస్వామినవుతా

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** రాజకీయాలకతీతంగా బందరు అభివృద్ధిలో భాగస్వామి అవుతానని, పర్యావరణ పరిరక్షణ ధ్యేయంగా సేవలందించనున్నట్లు మచిలీపట్నం ఫార్మర్ మున్సిపల్ చైర్ పర్సన్, అంతర్జాతీయ గ్రీన్ కో డైరెక్టర్ చలమలశెట్టి చలమలశెట్టి వెంకటలక్ష్మి పేర్కొన్నారు. స్థానిక చిలకలపూడి లోని ఆమె నివాసం వద్ద గౌరవార్ధం కొందరు సీనియర్ పాత్రికేయులు శుక్రవారం సాయంత్రం ఆమెతో కాసేపు ముచ్చటించారు. రెండు దశాబ్దాల క్రితం మచిలీపట్నం చైర్ పర్సన్ గా ఉన్న తరుణంలో పట్టణ పౌరులు చూపిన ఆదరాభిమానాలు మరువలేనివి అన్నారు. ఎంతో చారిత్రాత్మక నేపథ్యం ఉన్న మచిలీపట్నం మున్సిపాలిటీ బ్రిటిష్ వారి హయంలోని పురాతనమైన రెండవ పురపాలక సంఘం అని అన్నారు. సామాజిక సేవా కార్యక్రమాలు పట్ల ఆసక్తి చూపించే తనను నాటి రాజకీయ పెద్దలు తనను గుర్తించి ఎంతో ప్రాధాన్యతను ఇచ్చి క్రియాశీలక రాజకీయాలు వైపు వచ్చేలాగా ఆనాడు ఆహ్వానించి మచిలీపట్నం మున్సిపల్ చైర్ పర్సన్ గా ప్రజలు ఎంతో మద్దతునిచ్చి అభిమానంగా భారీ మెజార్టీతో ఆనాడు గెలిపించారన్నారు. తన భర్త వైద్యుడిగా ఎంతో ప్రముఖ స్థానంలో ఆనాడు ఉండి తనను ఎంతో ప్రోత్సహించారని దీంతో ప్రజలకు ఎన్నో మౌలిక సదుపాయాలు, వసతులు సమకూర్చేందుకు మున్సిపల్ చైర్ పర్సన్ పదవి తన జీవితంలో ఒక గొప్ప అవకాశంగా మారిందని చలమలశెట్టి వెంకటలక్ష్మి పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ప్రస్తుతం మచిలీపట్నం నగర పాలక సంస్థగా అభివృద్ధి చెందడం పట్ల తాను ఎంతో హర్షం వ్యక్తం చేస్తున్నానని తెలిపారు. చల్లని గాలులకు ఆలవాలమైన మచిలీపట్నం సముద్ర తీర వాతావరణం ప్రకృతి ప్రేమికులకు ఎంతో ఇష్టమవుతుందని, పర్యావరణ అభిలాషులకు ఇదొక స్వర్గసీమని ఆమె అభివర్ణించారు. గతంలో ప్రతి వేసవి ఈ ప్రాంతంలో ఎంతో చల్లగా ఉండేదని, అయితే మారుతున్న వాతావరణ పరిస్థితులు పచ్చదనం క్రమేపి తగ్గిపోవడం, కాంక్రీట్ జంగిల్ గా నగరం విస్తరించడంతో పర్యావరణ పరిస్థితులు కొద్దిగా తారుమారయ్యాయన్నారు. ప్రకృతికి ప్రాధాన్యతనిస్తూ మొక్కలు విరివిగా పెంచాలని ఆమె అభిప్రాయపడ్డారు. తాను ఈనాటికి మచిలీపట్నం అభివృద్ధిలో భాగస్వామి అవుతానని చలమలశెట్టి వెంకటలక్ష్మి తెలిపారు. త్వరలోనే సంతోషిమాత ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరుగుతుందన్నారు. కృష్ణాజిల్లా ముఖ్య కేంద్రమైన మచిలీపట్నం మరింతగా అభివృద్ధి చెందాలని తాను ఎన్నడూ కోరుకుంటానని, అలాగే పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా మచిలీపట్నంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు రాజకీయాలకు అతీతంగా చేపట్టనున్నట్లు ఆమె తెలిపారు.

## ప్రజా వ్యతిరేక చట్టం 27/23 ను వెంటనే రద్దు చేయాలి



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** న్యాయస్థానాల విస్తృత అధికారాలను, ప్రజల హక్కులను కాలరాచే ఆంధ్రప్రదేశ్ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ 27/23 తక్షణమే రద్దు చేయాలని మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ రాష్ట్ర ముఖ్యమంత్రిని డిమాండ్ చేశారు. శుక్రవారం మచిలీపట్నంలో విలేకరులతో మాట్లాడుతూ కక్షిదారులు యొక్క ఆస్తులు సంబంధించి సివిల్ కేసులను సివిల్ కోర్టులో దాఖలు చేయకుండా కోర్టు పరిధిని తీసివేస్తూ, సివిల్ తగాదాలు ఉన్న భూములు పై విచారించే హక్కును అధికారులకు కట్టబెట్టే ఈ చీకటి చట్టం పట్ల దోపిడీకి అవకాశం ఏర్పడుతుందని బాలాజీ అన్నారు. ప్రజల నుంచి అభిప్రాయ సేకరణ లేకుండా ఏకపక్షంగా జారీ చేసిన చీకటి జీవో 27/23ను అని, రాజకీయ పార్టీలు వ్యతిరేకించాలని బాలాజీ పిలుపునిచ్చారు. ప్రజల యొక్క ఆస్తులు మీద పెత్తనం చేసే హక్కు ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాలకు లేదన్న విషయాన్ని గుర్తుపెట్టుకోవాలని అన్నారు. అధికారులకు రాజ్యాంగ వ్యతిరేక అధికారాలను కట్టబెడితే ఏ పార్టీ అధికారం ఉంటే ఆ పార్టీ ప్రజల ఆస్తులను దోచుకోవడానికి అవకాశం ఏర్పడుతుందని బాలాజీ అన్నారు. ఇప్పటికే అనంతపురం పశ్చిమగోదావరి జిల్లా తూర్పుగోదావరి జిల్లాలో బార్ అసోసియేషన్లు రాబోయే వారం రోజుల్లో నిరసన కార్యక్రమాలకి పిలుపు ఇవ్వడం జరిగిందని కృష్ణాజిల్లాలో కూడా ఈ ఉద్యమానికి న్యాయవాదుల సిద్ధమవుతున్నారని బాలాజీ తెలియజేశారు. తక్షణమే యాక్ట్ ను రద్దు పరచాలని సివిల్ కోర్టుకు ఉన్న హక్కులకు భంగం కలగకుండా ప్రజల యొక్క చట్టపరమైన, రాజ్యాంగపరమైన హక్కులను హరించి వేసే చట్టానికి ఫుల్ స్టాప్ పెట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రిని బాలాజీ డిమాండ్ చేశారు. ప్రజా వ్యతిరేక చట్టాలను, చీకటి చట్టాలను ప్రజాస్వామివాదులందరూ వ్యతిరేకించాలని బాలాజీ అన్నారు.

## సంకటహర చతుర్థి సందర్భంగా గణేశునికి ప్రత్యేక పూజలు



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** మచిలీపట్నం బ్రహ్మపురంలో వేంచేసియున్న సాయి గణేష్ దేవాలయంలో శుక్రవారం సంకటహర చతుర్థి సందర్భంగా వినాయకునికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. గూడూరు రామకృష్ణ శర్మ బ్రహ్మోత్సవంలో తలసిర శివ నాగేశ్వరరావు, శైలజ దంపతులు పీటలపై కూర్చొని లక్ష్మీ గణపతి హోమం నిర్వహించారు. బోయిన రాజశేఖర్ పర్యవేక్షణలో హోమం కార్యక్రమాలు పూర్తి చేసుకొని అత్యధిక భక్తిశ్రద్ధలతో జరిపించారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## 2, 3 తేదీల్లో ఓటర్ల నమోదు ప్రత్యేక శిబిరాలు



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** ఈ నెల 2, 3 తేదీలలో జిల్లా వ్యాప్తంగా అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటర్ల నమోదు ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు ఒక ప్రకటనలో తెలిపారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అన్ని పోలింగ్ కేంద్రంలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం చేపడుతున్నామన్నారు. ఈ శిబిరాలలో సంబంధిత బూత్ స్థాయి అధికారులు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ప్రజలకు అందుబాటులో ఉండి కొత్త ఓటర్ల నమోదు, తొలగింపులు, మార్పులు చేర్పులకు సంబంధించి 6, 7, 8 ఫారాలను అందించడంతోపాటు పూర్తిచేసిన ఫారాలను కూడా స్వీకరిస్తారన్నారు. 17-18 సంవత్సరాలు పైబడిన వారు కొత్త ఓటర్లుగా పేర్లు నమోదు చేసుకోవచ్చన్నారు. ఓటర్ల జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉన్నా కూడా దరఖాస్తులు అందజేయవచ్చన్నారు. ఇదివరకే ఓటర్ కార్డు కలిగిన వారు చేర్పులు, మార్పుల కోసం కూడా బూత్ స్థాయి అధికారులను సంప్రదించవచ్చన్నారు. ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేస్తున్న ఈ ఓటర్ల నమోదు ప్రత్యేక శిబిరాలను అందరూ ముఖ్యంగా యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కోరారు.

## జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ రూ.30వేలు ఆర్థిక చేయుత



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** బందరు మండలం ఎన్ గొల్లపాలెం పంచాయతీ పరిధిలోని తుమ్మలపాలెం గ్రామానికి చెందిన వాసుమిల్లి ఏడుకొండలు గిరిజ ప్రియా తండ్రి కూతురు ఇద్దరు ఇటీవల ప్రమాద బారిన పడ్డారు. ఇద్దరు కూడా మంచానికే పరిమితమై ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్నారు. కుటుంబ పరిస్థితిని జనసేన పార్టీ నాయకుడు కర్ర రామకృష్ణ ద్వారా తెలుసుకున్న జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రమాదం జరిగిన విషయాన్ని బాధితులను అడిగి తెలుసుకున్నారు. తండ్రి కూతురు ఇద్దరు తమ కాళ్లకు ఆపరేషన్ జరిగిన విషయాన్ని బండి రామకృష్ణ దృష్టికి తీసుకువచ్చి కన్నీటి పర్యంతమయ్యారు. చలించిన బండి రామకృష్ణ వెంటనే 30 వేల రూపాయలు ఆర్థిక సాయం జిల్లా అధ్యక్షుడు బండ్రెడ్డి రామ్ తో కలసి బాధిత కుటుంబానికి అందించారు.

## నేడే మహా సుదర్శన యాగం



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** కార్తీక మాస బహుళ పంచమి శనివారం పర్వదినం సందర్భంగా అవనిగడ్డ గీతామందిరంలో శ్రీమహా సుదర్శన యాగం నిర్వహిస్తున్నట్లు మందిర కమిటీ నిర్వాహకులు శ్రీహరిబాబు, భోగాది రాములు శుక్రవారం తెలిపారు. అర్చక స్వామి దివి నరసింహామూర్తి బ్రహ్మత్వంలో నిర్వహించే యాగంలో భాగంగా శనివారం ఉదయం 8 గంటలకు పంచామృతాభిషేకాలు, విశేష పూజలు, సువర్ణ పుష్పాలతో అర్చనలు నిర్వహించిన అనంతరం శ్రీ మహా సుదర్శన యాగం, శ్రీలక్ష్మీ ఆయగ్రీవ నక్షత్ర నవగ్రహ హోమాలు నిర్వహించిన అనంతరం పూర్ణాహుతి, యజ్ఞ కర్తలకు మహాదాశీర్వచనాలు, తీర్థప్రసాదాలు, తిధియారాధన, యజ్ఞ ప్రేక్షకులకు తీర్థప్రసాద వితరణ కార్యక్రమాల్లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. మరిన్ని వివరాలకు సెల్ నెం.9297038804ను సంప్రదించాలన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్న చంద్ర కుటుంబానికి సాయం



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** ఆర్థిక ఇబ్బందులతో కుమారుడు హాస్టల్ ఫీజు చెల్లించలేని పరిస్థితిలో ఆత్మహత్య చేసుకున్న చల్లపల్లికి చెందిన సిటీ కేబుల్ రిపోర్టర్ కళ్ళేపల్లి చంద్ర కుటుంబానికి ఎ.పి ప్రైవేటు స్కూల్ అసోసియేషన్ (అప్సా) అవనిగడ్డ దివి డివిజన్ ద్వారా 25 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని శుక్రవారం నవజీవన్ స్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో అప్సా గౌరవ అధ్యక్షులు కొండవీటి ఈశ్వరరావు అధ్యక్షులు వి శివనాగరాజు, కార్యదర్శి కొమ్మూరి వెంకటేష్ అవనిగడ్డ ప్రెస్‌క్లబ్ అధ్యక్ష కార్యదర్శి అయిన అప్పికట్ల శ్రీనివాసరావు, పుట్టి శ్రీనివాసరావు లకు అందచేశారు. ఈ సందర్భంగా ఈశ్వరరావు మాట్లాడుతూ చంద్ర కుటుంబానికి గతంలో అసోసియేషన్ ద్వారా రూ.12వేలు అందచేయడం జరిగిందని, వీటితో కలుపుకుని మొత్తం రూ.37వేలు ఆర్థిక సహాయంగా ఆ కుటుంబానికి అందచేసినట్లు అయ్యిందన్నారు. ఈ కార్యక్రమంలో అప్సా నాయకులు పండ్రాజు లంకమ్మ ప్రసాద్, ఆకుల శేషుబాబు, దుట్టా ఉమామహేశ్వరరావు లు పాల్గొన్నారు. చంద్ర కుటుంబానికి మాదివాడ శ్రీనివాసరావు (హోటల్ శ్రీనివాసరావు) 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ప్రస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులకు అవనిగడ్డ ప్రెస్‌క్లబ్‌లో అందచేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ సభ్యులు కోట సుబ్బారావు, కోట యూరిగగారిన్, చందు శ్రీనివాసరావు, అలపర్తి గోపాల కృష్ణ, సింహాద్రి జయరామ్, మునేశ్వరరావు పాల్గొన్నారు.

## రానున్నది చంద్రన్న ప్రభుత్వమే



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** రానున్నది చంద్రన్న ప్రభుత్వమే నని కృష్ణా జిల్లా తెలుగురైతు అధ్యక్షులు గోపు సత్య నారాయణ అన్నారు. మచిలీపట్నం మండలం కానూరు గ్రామంలో ఆయన సారథ్యంలో జరిగిన "భవిష్యత్ గారంటీ" కార్యక్రమంలో పాల్గొన్న గోపుసత్యనారాయణ మాట్లాడుతూ చంద్రబాబు ప్రకటించిన పథకాలతో వైసీపీకి వెన్నులో వణుకు పుడుతుందాన్నారు. కాపులకు కాపు కార్పొరేషన్ ద్వారా మొట్టమొదటి సారిగా 50% సబ్సిడీ పైన రుణాలు, విదేశీ విద్యని అదించిన మహనీయుడాన్నారు. "యువగళం" ద్వారా యువతకి, "అన్నదాత" ద్వారా రైతన్నలకు, "స్త్రీనిధి", "తల్లికి వందనం" అన్నివర్గాల మహిళలకు లబ్ది చేకూరేలా ఏర్పాటు చేసిన పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చీటికీనేటి అయ్యప్ప, ఇవన సత్యనారాయణ, చీటికీనేటి సుబ్బారావు, ఇవన నాగరాజు, అల్లం రాంబాబు, ఇవన రామారావు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో దూసుకుపోతున్న జగనన్న సంక్షేమ పథకాలు



### ఆంధ్రప్రదేశ్‌కు జగనన్నే ఎందుకు కావాలి అన్న కార్యక్రమంలో తోలుకోడు వైసీపీ సీనియర్ నాయకుడు బుర్రి ప్రతాప్

**జి.కొండూరు మేజర్ న్యూస్ :** తోలుకోడు గ్రామం సచివాలయం పరిధిలో ఈ సందర్భంగా వైసీపీ నాయకులు బుర్రి ప్రతాప్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కు జగనన్నే ఎందుకు కావాలి అని వివరిస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్లో ప్రతి పేదవాడికి విద్య,వైద్యం అందించినటువంటి ఒక గొప్ప మహోన్నత వ్యక్తి అని ప్రతి పేద కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెంద దానికి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టినటువంటి సంక్షేమ రథసారథి అని నిరుద్యోగ యువతకు నాలుగు లక్షల 50 వేల ఉద్యోగాలు ఇచ్చినటు వంటి గొప్ప మనసున్నా ఉన్న ముఖ్యమంత్రి అనీ రాష్ట్రానికి అన్నం పెట్టే రైతన్నకు రైతు రైతు భరోసా లాంటి కార్యక్రమాలను ఏర్పాటు ఏర్పాటుచేసి రైతన్నను రాజును చేసినటువంటి రాజన్న బిడ్డ ఆంధ్రప్రదేశ్ డైనమిక్ ముఖ్యమంత్రి వైఎస్ వైయస్ జగన్మోహన్ రెడ్డి అనిజగనన్న చేయూత ద్వారా మహిళలకు ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారని ఈ సందర్భంగా ప్రజలకు వివరించడం జరిగింది. కనుక "ఆంధ్రప్రదేశ్‌కు జగనన్నే మళ్లీ ముఖ్యమంత్రి కావాలని" తోలుకోడు గ్రామ ప్రజలకు వివరంగా తెలియజేయడం జరిగింది. (అదేవిధంగా జగనన్న సంక్షేమ పథకాలు ఇలా ఉన్నాయి అంటూ ప్రజలకు అవగాహన కల్పించారు) జగనన్న అమ్మఒడి 284) 1.33.41,533 జగనన్న విద్యాదీవెన 183) 58.87.550 జగనన్న వసతిదీవెన 139) 21.46.844 వైఎస్సార్ రైతుభరోసా 542) 2.50 32.550 డా. వైఎస్సార్ ఉచిత పంటలబీమా 344) 1.60.79.410 వైఎస్సార్ సున్నావడ్డీ పంటరుణాలు (రైతులు)170) 5.06.067 రైతులకు ఇన్పుట్ సబ్సిడీ 203) 9.23.590 వైఎస్సార్ పెన్షన్ కానుక 491) 4.86.79.500 వైఎస్సార్ చేయూత 185) 88,12,500 వైఎస్సార్ ఆసరా 493) 1,44,69,523 వైఎస్సార్ సున్నావడ్డీ (ఎస్‌హెచ్‌జిఎస్) 550) 8,94,433 వైఎస్సార్ కాపు నేస్తం 55) 24,75,000 వైఎస్సార్ ఈబీసీ నేస్తం 26) 7,50,000 వైఎస్సార్ కళ్యాణమస్తు షాదీతోఫా 2 డా.వైఎస్సార్ ఆరోగ్యశ్రీ 129) 56,53,409 డా.వైఎస్సార్ ఆరోగ్య ఆసరా 97) 7,02,125 హౌసింగ్ (లబ్ధిదారులకు నేరుగా చెల్లింపులు) 87) 77,21,025 వైఎస్సార్ బీమా 13) 14,50,000 వైఎస్సార్ వాహనమిత్ర 31 వైఎస్సార్ నేతన్న నేస్తం జగనన్న చేదోడు (రజకులు, టైలర్లు, నాయీబ్రాహ్మణులు 60) 13,50,000 వైట్ కార్డు హోల్డర్లకు ప్రత్యేక కోవిడ్ సహాయం 790) 7,90,000 జగనన్న తోడు (వడ్డీ) 31) 16,195 ప్రత్యక్ష నగదు బదిలీ (డీబీటీ) మొత్తం 15,87,81,254 పరోక్ష ప్రయోజనాలు (నాన్ డీబీటీ) ఇంటి స్థలాలు ( సేవ భూమి అభివృద్ధికి చెల్లించన పరిహారం) 119) 2,92,74,000 జగనన్న విద్యాకానుక 118) 8,38,036 8వ తరగతి విద్యార్థులకు బైజూరీస్ కంటెంట్తో కూడిన ట్యాబ్ పంపిణీ 18) 2,37,996 జగనన్న తోడు (రుణాలు) 83) 15,45,377 జగనన్న గోరుముద్ద 109)10,79,863 వైఎస్సార్ సంపూర్ణ పోషణ 166) 31,09,180 వైఎస్సార్ కంటి వెలుగు ఇంటింటికి రేషన్ (79.80 లక్షల మిలియన్ టమ్నులు) 881) 1,92,44,564 పరోక్ష ప్రయోజనాలు (నాన్ డీబీటీ) మొత్తం 5,53,29,016 డీబీటీ ం నాన్ డీబీటీ మొత్తం 21,41,10,270 తోలుకోడు గ్రామ ప్రజలకు ఇప్పటివరకు సంక్షేమ పథకాల రూపంలో జగనన్న నేరుగా ప్రజలకు ఇచ్చారు అంటూ తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు వైసీపీ నాయకులు గ్రామస్తులు సచివాలయం సిబ్బంది పాల్గొనడం జరిగింది.



## రాష్ట్రవ్యాప్తంగా ఇసుక కొండలు వెలుస్తున్నాయి

**మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**



**కంచికచర్ల, డిసెంబర్ 1, మేజర్ న్యూస్:** మండలంలోని చెవిటికల్లు గ్రామ నాలుగు రోడ్ల జంక్షన్ వద్ద గురు వారం రాత్రి అధికార పార్టీ నేతల ధన దాహార్తికి పక్క రాష్ట్రాలకు అక్రమంగా తరలి వెళ్ళిపోతున్న ఇసుక లారీలను జనసేన తెదేపా నేతల బృందంతో కలిసి నిలుపుదల చేసి వెంటనే ఆ వాహనాలను పోలీస్ స్టేషన్ కు తరలించాలంటూ రోడ్డుపైనే లారీలను మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య నిలువరించారు ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ అధికార పార్టీ నేతలు ఈ ఇసుక అక్రమ రవాణాకు మాకు ఏమి సంబంధం లేదు అంటూ నీతి వాక్యాలు పలుకుతారు.అధికారులకు ఫోన్ చేస్తే కనీసం ఫోన్ ఎత్తి సమాధానం చెప్పే పరిస్థితి లేదు రాష్ట్రవ్యాప్తం గా ఈ గుంటలలో పడి వేలాదిగా రోడ్డు ప్రమాదాలు ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారు.నియోజకవర్గంలో కొండలు కరిగిపోయి లోయలు ఏర్పడ్డాయి. మున్నలూరు, మొగులూరు,కీసర మాతో రండి ఇసుక కొండలను చూపిస్తాం. మీ ఇసుక కొండల దెబ్బకి గ్రామాలు గ్రామాలు రోడ్లు నాశనం అయిపోయాయి మున్నలూరు గ్రామం వెళ్దాం పదండి.అధికార పార్టీ నేతల ధన దాహార్తికి వారు చేసే అక్రమ ఇసుక దందాలకి ఎంతోమంది ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. మళ్లీ ఇదే అధికార పార్టీ నేతలు పిల్లి పాలు తాగుతూ నన్నెవరూ చూడట్లేదు అన్న చందంగా మాట్లాడుతున్నారు.ఇసుక రవాణా చేస్తున్న ఏ ఒక్క లారీకి కూడా అనుమతుల పత్రాలు లేవు. వాళ్ళు చూపించే జేపీ సంస్థ అనుమతుల కాగితాలు మే నెల మూడవ తారీఖుతోనే గడువు ముగిసిపోయింది. ఎక్కడికి తరలి వెళ్ళిపోతుంది ఇసుక అధికారులు వెంటనే స్పందించాలి ప్రతి ఒక్కదానికి సమాధానం చెప్పాలి.అధికారుల వెంటనే వాహనాలను స్వాధీన పరచుకోని శాఖపరమైన చర్యలు తీసుకోవాలి.ఈ ఉద్యమం తీవ్ర రూపం దాల్సుతుంది వెంటనే ఇసుక అక్రమ రవాణాలను నిలిపివేయాలని మేము గట్టిగా డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి సంక్షేమం జగనన్నతోనే సాధ్యం




**జగ్గయ్యపేట డిసెంబర్ 1 మేజర్ న్యూస్ :** రాష్ట్ర అభివృద్ధి జరగాలన్న, ప్రజలకు సంక్షేమ పథకాలు నిరంతరాయంగా అందాలన్నా వైఎస్ జగన్మోహన్ రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రి అయితేనే సాధ్యమవుతుందని పట్టణ వైఎస్ఆర్సిపి నాయకులు అన్నారు. పట్టణంలోని 10వ సచివాలయ పరిధిలోని (20,22వార్డ్ లు)లో ప్రభుత్వవిప్, సామినేని ఉదయభాను ఆదేశానుసారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు.బి ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తూనే అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నారని అన్నారు. అదేవిధంగా ఎమ్మెల్యే సామినేని ఉదయభాను కూడా నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వాలకు భిన్నంగా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ఎటువంటి వివక్షకు తావు లేకుండా అత్యంత పారదర్శకంగా అందిస్తున్నారని తెలిపారు. రానున్న రోజుల్లో మంచి చేసే ప్రభుత్వాన్ని గుర్తుంచుకొని అండగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ మహిళా విభాగం అధ్యక్షురాలు ముసిని రాజ్యలక్ష్మి, ఎస్టి విభాగం అధ్యక్షులు బద్దు నాయక్, సచివాలయ కన్వీనర్ పూల నాగరాజు, నాయకులు శ్రీనివాసబ్రహ్మం, కొంకిమళ్ళ నాగరాజు,గుంటుపల్లి సీతారాములు, మోహన్ రావు, సమీరు, జానీ, మౌలాలి తదితర నాయకులు పాల్గొన్నారు.

# నియోజకవర్గాన్ని కరువు మండలాలుగా ప్రకటించాలి



**జగ్గయ్యపేట డిసెంబర్ 1 మేజర్ న్యూస్ :** జగ్గయ్యపేట, వత్సవాయి, పెనుగంచిప్రోలు, మండలాలను కరువు మండలాలు గా ప్రకటించాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి అంబోజి శివాజీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు... బలుసుపాడు, చిల్లకలు గ్రామ సచివాలయ కార్యాలయాల్లో కార్యదర్శులకు శుక్రవారం నాడు మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కరువు విలయతాండవం చేస్తుందని అధికార ప్రభుత్వ యంత్రాంగం రైతే దేశానికి వెన్నుముక అని రైతుల కోసం ఎంతో చేశామని గొప్పలు చెప్పుకుంటూ దేశానికి వెన్నుదన్నుగా నిలబడుతున్న రైతు నడ్డి విరగగొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు వర్షం,పంట కాలువ ఆధారిత రైతులు ప్రత్తి,మిర్చి పంటలు నష్టపోయి లబోదిబో అంటున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం నామమాత్రంగా కొన్ని మండలాలను మాత్రమే కరువు మండలాలుగా ప్రకటించడం సబబు కాదని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకోకపోయినట్లయితే భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఉధృతస్థాయిలో ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఏఐటియుసి కార్యదర్శి పోతుపాక వెంకటేశ్వర్లు జగ్గయ్యపేట పట్టణ సహాయ కార్యదర్శి మహమ్మద్ అసుదుల్లా సీనియర్ సిపిఐ పార్టీ నాయకులు భోగ్యం నాగులు గ్రామ రైతులు మారుతి గురవయ్య తిరపతిరావు చిల్లకల్లు, బలుసుపాడు గ్రామ రైతులు మహిళలు పాల్గొన్నారు.

# హెచ్‌ఐవి వ్యాధి పట్ల అవగాహన అవసరం




**జి.కొండూరు మేజర్ న్యూస్ :** హెచ్‌ఐవి వ్యాధి పట్ల అవగాహన అవసరమని లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల వైస్. ప్రిన్సిపాల్ డా.కె.హరినాథ్ రెడ్డి తెలిపారు. శుక్రవారం జాతీయ ఎయిడ్స్ దినోత్సవం పురస్కరించుకొని జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో కళాశాలలో యన్.యస్.యస్ యూనిట్, రెడ్ క్రాస్ యూనిట్, మైలవరం వారు అవగాహనా ర్యాలీని నిర్వహించారు ఈ సందర్భంగా డా.కె.హరినాధ్ రెడ్డి మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ కలుషిత సూదులు, సిరంజిల వాడకాన్ని నిషేదించాలని, రక్త మార్పిడి సమయంలో అప్రమత్తంగా ఉండాలని, వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలని తద్వారా ఎయిడ్స్ వ్యాధిని సమూలంగా నిర్మూలించవచ్చన్నారు. ఎయిడ్స్ వ్యాధి నిర్మూలనకు స్వచ్ఛంద సంస్థలు,ప్రభుత్వం, ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆర్ట్ సెంటర్ల ద్వారా ఉచితంగా మందులు పొందవచ్చు అని, ఈ అవకాశాన్ని వినియోగించుకోవడం వల్ల వ్యాధి తీవ్రతను తగ్గించుకోవచ్చని తెలిపారు. కళాశాల యన్.యస్.యస్. ప్రోగ్రాం అధికారి డా. బి.శివ హరి ప్రసాద్ మాట్లాడుతూ హెచ్‌ఐవి వ్యాధి గ్రస్తులు ఆరోగ్యకరమైన, పౌష్టికాహారం తీసుకుంటూ సకాలంలో మందులు వాడడం వలన వ్యాధి తీవ్రతను తగ్గించవచ్చు, వాలంటీర్లు, ప్రతి ఒక్కరూ సమాజంలో బాధ్యతగా మెలుగుతూ ఎయిడ్స్ వ్యాధి గ్రస్తులకు వచ్చే అపోహలను, సందేహాలను తొలగిస్తూ వారికి కౌన్సిలింగ్ ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీన్ ఆర్ & డీ డా. యస్.పిచ్చి రెడ్డి, మెకానికల్ విభాగాధిపతి డా. ఏం.బి.యస్. శ్రీఖర్ రెడ్డి యన్.యస్.యస్ అసిస్టెంట్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీ.శీలం. ఉమా మహేశ్వర రెడ్డి, రెడ్ క్రాస్ సెక్రటరీ, ట్రెజరర్ శ్రీ.గూడూరు నాగిరెడ్డి, 20 మంది వాలంటీర్లు, యన్.యస్.యస్ విభాగపు ఇంచార్జ్ లు ప్రిన్సిపల్ డీకే అప్పారావు పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమం, అభివృద్ధి ప్రధానం



**విజయవాడ మేజర్ న్యూస్ :** మేయర్ రాయన భాగ్యలక్ష్మి, శుక్రవారం ఉదయం, పశ్చిమ నియోజకవర్గం పరిధిలో గల 46వ డివిజన్, 141 వ సచివాలయంలో "వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం", "పల్లెకు పోదాం కార్యక్రమం"లో పాల్గొని సంక్షేమ బోర్డును ఆవిష్కరించి, ప్రసాద్ థియేటర్ దగ్గర వైయస్సార్సీపి జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డికి ప్రజల సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళుగా భావిస్తారు కాబట్టి 141 సచివాలయం పరిధిలో సుమారు 16 కోట్ల లబ్ది, లబ్దిదారులకు చెందినది, 46 డివిజన్లో 5 సచివాలయాల్లో కనిష్ఠంగా 16 కోట్ల నుండి మొదలై 20 కోట్ల వరకు లబ్ది చేకూరిందని ఇలాగే రాష్ట్రవ్యాప్తంగా నాలుగు లక్షల అరవై తొమ్మిది కోట్లు సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు లబ్ది చేకూరిందని, ప్రతి ఒక్క సచివాలయంలో సంక్షేమ పథకాల ద్వారా ప్రజలు పొందిన లబ్దిని చూపించటం అనేది నిబద్ధత కూడిన పాలనకి నిదర్శనం అని, తెలిపారు. తదుపరి 46 వ డివిజన్లో గల భీమన్నవారిపేటలో పర్యవేక్షణ లో భాగంగా అక్కడి గంగానమ్మ సత్రము సెంటర్ వద్ద కలవట్టు మారమ్మత్తులు, వాటర్ ట్యాంక్, మెటీరియల్ ట్రాన్స్ఫోర్ట్ ఎస్కేలేటర్ నిర్మాణం పనులను పరిశీలించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో రెండు రోడ్లకు కల్వర్టు కట్టినప్పటికీ దాని కనెక్షన్ సరిగ్గా ఇవ్వనందున కొండ ప్రాంతం కాబట్టి వర్షాలు పడినా, ఇంట్లో వాడేసిన నీళ్లయినా పైనుంచి కిందకి వచ్చేటప్పుడు ఎక్కువ ఫోర్స్ తో వస్తుంది కాబట్టి ఆ నీళ్ల వల్ల ప్రజలందరూ ఇబ్బంది పడుతున్నారని. భవిష్యత్తులో ఎటువంటి సమస్య రాకుండా ఉండేందుకు వాడేసిన నీరు, వర్షపు నీరు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ లో వెళ్లిపోయేటట్టు నిర్మాణ పనులు సక్రమంగా జరుగుతున్నాయని, కొండపైన వాటర్ ట్యాంక్ నిర్మాణానికి మెటీరియల్ కొండ పైన వరకు వెళ్ళడానికి ఎస్కేలేటర్ ఏర్పాటు చేసి మెటీరియల్ ను ఎస్కేలేటర్ ద్వార పంపి వాటర్ ట్యాంక్ పనులను త్వరగా చెయ్యడానికి విజయవాడ నగర్ పాలక సంస్థ కృషి చేస్తుందని తెలియజేశారు.



## బస్సు యాత్రకు వేలాదిగా తరలిరండి

**నందిగామ, డిసెంబర్ 1,మేజర్ న్యూస్ :** పట్టణంలోని వైసీపీ కార్యాలయం లో నందిగామ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ" ముఖ్య నాయకులతో బస్సు యాత్రపై సన్నాహక సమావేశం డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల ఆత్మగౌరవాన్ని ప్రతిభింబించేలా సాధికార బస్సు యాత్ర నిర్వహిస్తాం అన్నారు. నందిగామలో డిసెంబర్ 5న నిర్వహించనున్న సామాజిక సాధికార బస్సు యాత్రలి కు ప్రతి గ్రామంలో ప్రజలను ఇంటికి వెళ్లి ఆహ్వానించండి.రాజ్యాధికారంలో బడుగు, బలహీన, అట్టడుగు, వెనకబడిన వర్గాలకు పెద్దపేట వేస్తూ 51% శాతం పదవులను వారికే కేటాయించిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీకే దక్కింది.వారికి ఉన్నత అవకాశాలు కల్పించి, గౌరవ స్థానంలో నిలిపిన ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి అని తెలిపారు.పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సానుభూతిపరులు డిసెంబర్ 5 న జరగబోయే సామాజిక సాధికార యాత్రకు పెద్ద సంఖ్యలో తరలి రావాలి అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# భవానీ దీక్షా విరమణలకు పకడ్బందీ ఏర్పాట్లు



**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** అధికారులు సమన్వయంతో వ్యవహరిస్తూ బృంద స్ఫూర్తితో భవానీ భక్తులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఆధ్యాత్మిక వాతావరణంలో భవానీ దీక్షా విరమణలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అధికారులను ఆదేశించారు. నగరంలోని కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో భవానీ దీక్షా విరమణలకు చేపట్టాల్సిన ఏర్పాట్లపై శుక్రవారం దేవాదాయ, రెవెన్యూ, పోలీస్, వైద్య, ఆరోగ్య, అగ్నిమాపక, నగరపాలక సంస్థ, విద్యుత్, ఇరిగేషన్, ఆర్ అండ్ బీ, మత్స్యశాఖల అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ నవంబర్ 23 నుంచి 27 వరకు అమ్మవారి మండల దీక్షలు, అదేవిధంగా డిసెంబర్ 13 నుంచి 17వ తేదీ వరకు అర్ధమండల దీక్షలు భక్తులు తీసుకుంటారని వివరించారు. జనవరి 3 నుంచి 7వ తేదీ వరకు అయిదు రోజుల పాటు భవానీ దీక్షా విరమణలు ఉంటాయని.. రోజుకు సుమారు 50 వేల నుంచి లక్షలోపు భవానీ భక్తులు అమ్మవారిని దర్శించుకుంటారన్నారు. చివరి రెండు రోజుల్లో దాదాపు లక్ష నుంచి లక్షా 50 వేల మంది భవానీ భక్తులు రానున్న దృష్ట్యా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు. డిసెంబర్ 26వ తేదీన సాయంత్రం 6.30 గంటల నుంచి కలశజ్యోతి ఉత్సవం జరుగుతుందని.. ఈ ఉత్సవానికి దాదాపు 10 వేల మంది జ్యోతులు తీసుకొని ఆలయానికి చేరుకునే అవకాశమున్నందున తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. క్యూ మార్గంలో వాటర్ ప్రూఫ్ షామియానాలు, కోయిర్ మ్యాట్లు, తాత్కాలిక విద్యుత్ అలంకరణ, తాగునీరు తదితర ఏర్పాట్లు చేయాలన్నారు. పబ్లిక్ అడ్రసింగ్ సిస్టం ద్వారా భక్తులకు నిరంతరం సూచనలు అందించాలన్నారు. అధిక సంఖ్యలో తాత్కాలిక మరుగుదొడ్లను ఏర్పాటు చేయాలన్నారు. ఆలయం చుట్టుపక్కల మాత్రమే కాకుండా నగరానికి వచ్చే వివిధ రహదారుల వెంబడి వైద్య శిబిరాలతో పాటు విశ్రాంతి ప్రాంగణాలను ఏర్పాటు చేయాలని సూచించారు. భక్తులకు అవసరం మేరకు బస్సులను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఘాట్ల వద్ద స్నానానికి, గిరిప్రదక్షిణ, అమ్మవారి దర్శనం, హోమ గుండం ఏర్పాట్లు, ఇరుముళ్ల విరమరణ, లడ్డూ ప్రసాదం పంపిణీ, అన్నప్రసాదం పంపిణీ తదితరాలకు ఏర్పాట్లు చేయాలన్నారు. ఎర్ర వస్త్రాలు వదిలే ప్రాంతంలో ప్రత్యేక పాయింట్లు ఏర్పాటుచేయాలన్నారు. పోలీసు శాఖతో సమన్వయం చేసుకొని పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేయాలని.. ముఖ్యమైన ప్రాంతాల్లో 255 సీసీటీవీలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా. పి.సంపత్ కుమార్, సబ్ కలెక్టర్ అదితిసింగ్, ఆలయ ఈఈలు కోటేశ్వరరావు, ఎల్. రమ, ఏఈవోలు పి.చంద్రశేఖర్, ఎన్.రమేష్, పి.సుధాకర్, జంగం శ్రీనివాస్, సూపరింటెండెంట్లు వై.హేమదుర్గ, ఇరిగేషన్ ఈఈ కృష్ణారావు, మత్స్యశాఖ ఏడీ చక్రాణి, కార్పొరేషన్, పోలీస్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఎయిడ్స్ డే సందర్భంగా హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహనా కార్యక్రమం



**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** శుక్రవారం జిల్లా లెప్రసి ఎయిడ్స్ అండ్ టీబీ ఆఫీసు నందు కృష్ణా డిఎల్టిఓ డా. వెంకటరావు అధ్యక్షతన ప్రపంచ ఎయిడ్స్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం కు సంబంధించి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయము , మచిలీపట్నం నుండి మచిలీపట్నం మెడికల్ కాలేజీ వరకు ఆరోగ్య కార్యకర్తలు నర్సింగ్ కాలేజీ స్టూడెంట్స్ తో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని జి. గీతాబాయి జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. డిసిహెచ్ఎస్ శ్రావణ్, డిఐఓ సీతా కుమారి, ఇతర వైద్యులు పాల్గొన్నారు. కళాజాతా వారితో కార్యక్రమము నిర్వహించి హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహనా కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమములో ఎన్బిఐ, ఎఎన్ఎంలు పాల్గొన్నారు.

# తుఫానుకు ముందస్తు చర్యలు చేపట్టండి

**రైతులు తమ పంటను భద్రపరుచుకోవాలి**

**మత్స్యకారులెవరూ వేటకు వెళ్లరాదు : జిల్లా కలెక్టర్**



మచిలీపట్నం, మేజర్న్యూస్ : రాబోయే మియాచౌంగ్ తుఫాను వల్ల జిల్లాలో ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా వివిధ ప్రభుత్వ శాఖాధికారులు సమన్వయంతో ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధికారులను ఆదేశించారు. ఈ నెల 3 నుంచి 6వ తేది వరకు సంభవించనున్న తుఫాను హెచ్చరికల నేపథ్యంలో జిల్లాలో తీసుకోవలసిన జాగ్రత్తలపై శుక్రవారం సాయంత్రం ఆయన తన చాంబర్లో వివిధ శాఖల అధికారులతో సమావేశమయ్యారు. జిల్లాకు తుఫాను ముప్పు పోయేంతవరకు జిల్లా అధికారులు ఎవరూ సెలవులు పెట్టరాదని, నిత్యం అందుబాటులో ఉండటంతో పాటు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తుఫాను ముప్పును ఎదుర్కొనేందుకు ఖర్చుకు వెనుకాడ వద్దని, ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా విపత్కర పరిస్థితులను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆగ్నేయ నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం సోమవారం సాయంత్రం చెన్నై-మచిలీపట్నం మధ్య తీరం దాటే అవకాశం ఉందని, దీని ప్రభావంతో ఆదివారం నుంచి జిల్లా వ్యాప్తంగా వర్షాలు, అక్కడక్కడ భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశముందన్నారు. ఈనెల 3వ తేదీ నుంచి 6వ తేదీ వరకు తుఫాను ప్రభావం ఉంటుందని, ఈ నేపథ్యంలో రైతులందరూ తమ పంటను భద్రపరుచుకునేలా వ్యవసాయ శాఖ అధికారులు ముందస్తుగానే అప్రమత్తం చేయాలని చెప్పారు. ఇప్పటికే నూర్పిళ్ళు జరిగిన పంటను త్వరితగతిన మిల్లులకు తరలించాలని, పనల మీద ఉన్న పంటను కుప్పలు వేసుకునేలా చేస్తూ, కోయని పంటను వాయిదా వేసుకునేలా రైతులను అప్రమత్తం చేయాలని సూచించారు. ఇందుకు గ్రామాలలో ప్రచార మాధ్యమాలు, చాటింపుల ద్వారా హెచ్చరికలు చేయాలన్నారు. తీర ప్రాంత గ్రామాలలో ఉన్న తుఫాను షెల్టర్లను గుర్తించి, తుఫాను బాధితులు అక్కడ ఉండేందుకు వీలుగా సౌకర్యాలను పరిశీలించుకోవడంతో పాటు ఆహారం, తాగునీరు ఏర్పాటు చేసుకునే విధంగా అధికారులను సిద్ధం చేసుకోవాలని బందరు ఆర్ డి ఓ కు సూచించారు. తుఫాను తీవ్రతను బట్టి లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని తుఫాను రక్షిత భవనాల వద్ద తాగునీరును సిద్ధం చేసుకోవాలని, తాగునీరు కలుషితం కాకుండా క్లోరినేషన్ చేయాలని, ఓవర్ హెడ్ ట్యాంకులకు నీటిని ఎక్కించేందుకు జనరేటర్లను సైతం సిద్ధం చేసుకోవాలని గ్రామీణ నీటిపారుదల శాఖ అధికారులకు చెప్పారు. మత్స్యకారులు ఎవరూ సముద్రంలో వేటకు వెళ్ళరాదని, సముద్రంలో ఉన్న బోట్లను వెనక్కి రప్పించే విధంగా సాగర మిత్రలను అప్రమత్తం చేయాలన్నారు. బోట్లు, పడవలు, వలలకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా సురక్షితమైన ప్రాంతంలో భద్రపరచుకునేలా అవగాహన పరచాలని మత్స్య శాఖ అధికారులకు సూచించారు. తుఫాను తీవ్రతను బట్టి పాఠశాలలకు సెలవులు ప్రకటించటంపై నిర్ణయం తీసుకుంటామని, నదులు దాటి వెళ్లే విద్యార్థుల తల్లిదండ్రులు సైతం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో సందర్శకులను బీచ్ ల సందర్శనకు అనుమతులు నిషేధించాలని చెప్పారు. ఒక వాట్సాప్ గ్రూపును క్రియేట్ చేసి సంబంధిత అధికారులు చేపడుతున్న పనులను తనకు ఎప్పటికప్పుడు వాట్సాప్ ద్వారా సమాచారం తెలియజేయాలని జిల్లా రెవెన్యూ అధికారికి కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి పెద్ది రోజా, వాతావరణ శాస్త్రవేత్త ధర్మారావు, బందరు, ఉయ్యూరు రెవిన్యూ డివిజన్ల అధికారులు ఎం. వాణీ, రాజు, డ్వామా పిడి జీవి సూర్యనారాయణ, డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ జి గీతాబాయి, డీఎస్ఓ వి పార్వతి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి ఎన్ పద్మావతి, మచిలీపట్నం మున్సిపల్ కమిషనర్ చంద్రయ్య, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సామాన్యుడి జీవితానికి భరోసా కల్పించిన వైయస్.జగన్



## ఎమ్మెల్యే జగన్ మోహన్ రావు

**నందిగామ, డిసెంబర్ 1, మేజర్ న్యూస్:** పట్టణంలోని 19వ వార్డు "హనుమంతుపాలెం" గడపగడపకు -మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఉదయం ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాల బుక్ లెట్ లను శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొంత ఇల్లు లేని పేదవాడు ఉండకూడదు అనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతి గ్రామంలో ఇల్లు లేని పేదవారిని గుర్తించి ఆ గ్రామంలోని ఉచితంగా ఇంటి స్థలం అందజేసి.. ఇల్లు నిర్మించుకోవడానికి ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం కూడా అందజేస్తున్నట్లు తెలిపారు. పేదల సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా వైయస్ జగన్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. సంక్షేమ పథకాల ద్వారా పేదలకు మరింత లబ్ధి చేకూరుస్తూ.. వారి జీవితానికి ఆర్థిక భరోసా కల్పించి వారు ఉన్నత స్థాయికి ఎదిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. జగనన్న పాలనలోనే సామాన్యులు భరోసాగా జీవిస్తున్నారని.. పేదలకు ఏ కష్టం వచ్చినా ప్రభుత్వం అండగా ఉంటుందని ధైర్యాన్ని జగనన్న కల్పించారని తెలిపారు. ప్రభుత్వం ద్వారా ప్రతి కుటుంబానికి లబ్ధి జరిగేలా జగనన్న సంక్షేమ పథకాలు రూపొందించి అమలు చేస్తున్నారని మంచి చేస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్ కు ప్రజలంతా అండగా నిలిచి రానున్న ఎన్నికల్లో ఘన విజయాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ జయరాం, మార్కెట్ యార్డ్ చైర్మన్ మహమ్మద్ మస్తాన్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

# బందరు అభివృద్ధిలో ఎవరేమి చేశారో శ్వేత పత్రం విడుదల చేద్దామా

## కొల్లు రవీంద్ర పై మండిపడ్డ మాజీమంత్రి పేర్ని నాని



**మచిలీపట్నం, మేజర్న్యూస్ :** బందరు అభివృద్ధిలో నువ్వు చేసింది ఏమిటో నేను చేసింది ఏమిటో శ్వేత పత్రం విడుదల చేద్దామా అని కొల్లు రవీంద్ర పై మండిపడ్డ మాజీమంత్రి పేర్ని నాని. శుక్రవారం మచిలీపట్నం అర్ అండ్ బి గెస్ట్ హౌజ్ లో మాజీ మంత్రి పేర్నినాని విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పేర్నినాని మాట్లాడుతూ బందరు అభివృద్ధిలో నువ్వు చేసింది ఏమిటో నేను చేసింది ఏమిటో శ్వేత పత్రం విడుదల చేద్దామా అని ప్రశ్నించారు. సామాజిక సాధికారిక యాత్ర విజయంతం పై పట్టలేనంత కోపం ఈర్ష్య,ద్వేషం తో తన కడుపు మంట అంత అబద్ధాలు మాట్లాడుతూ తీర్చుకుంటున్నారన్నారు. పోర్ట్ విషయంలో కట్టని పోర్ట్ కి 8.70 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టావ్, కనీసం పైలాన్ కట్టిన స్థలం కూడా ఒక పేద రైతు వద్ద బలవంతంగా లక్కున్నారన్నారు. పేద ప్రజల స్థలాలు తీసుకొని 11 వేల ఏకరాలలో పోర్ట్ అని ఎలక్షన్ కోడ్ వచ్చే 10 రోజుల ముందు శంఖుస్థాపన చేశావన్నారు. ఈరోజు పోర్ట్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి అంటే పేర్ని నాని, జగన్మోహన్ రెడ్డి చలువ కదా... ఎవరో బ్రతుకుదేరువు కోసం వచ్చిన ఒకడు రాసిన స్క్రిప్ట్ ని చదువుతూ అబద్ధాలు చెప్పడం కాదు అని అన్నారు. నేను నా కొడుకుని క్రొత్తగా ప్రమొట్ చేసుకోవడం ఏంటి గత నాలుగు సంవత్సరా లుగా పార్టీ బాధ్యతలు నిర్వహిస్తున్నాడు, ఈ నియోజకవర్గానికి పార్టీకి ఇంఛార్జి గా వున్నాడు కాబట్టి ఆయన ఆధ్వర్యంలో జరిగింది అన్నారు.

# ఈరోల్ అప్డేషన్ ప్రక్రియను సానుకూలంగా పూర్తి చేసాం

## జిల్లా కలెక్టర్ పి రాజాబాబు



**మచిలీపట్నం, మేజర్న్యూస్ :** మచిలీపట్నం ఓటర్ల జాబితా పై రాష్ట్ర హైకోర్టు కేసుకు సంబంధించి ఈ రోల్ అప్డేషన్ ప్రక్రియను సానుకూలంగా పూర్తి చేసామని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ పి రాజాబాబు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి తెలిపారు. శుక్రవారం ఉదయం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా రాష్ట్ర సచివాలయం 5 వ బ్లాక్ నుండి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఓటరు దరఖాస్తుల పరిష్కారం, యువ ఓటర్ల నమోదు, ముసాయిదా ఓటర్ల జాబితా సవరణ, ఒకే ఇంటిలో పది కంటే మించి ఉన్న ఓట్ల వివరాలు, రాజకీయ పార్టీల ప్రతినిధుల ఫిర్యాదులు, మీడియా కథనాలు, ఓటరు కార్డుల ముద్రణ-పంపిణీ తదితర అంశాలపై జిల్లాల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ నగరంలోని వారి చాంబర్ నుంచి మాట్లాడుతూ మచిలీపట్నంలో ఓటర్ల జాబితా పై రాష్ట్ర హైకోర్టులో వేసిన కేసుకు సంబంధించి సానుకూల అంశంగా 1140 ఈరోల్ అప్డేషన్ ప్రక్రియ పూర్తి చేశామన్నారు. 30 రోజులు దాటిన ఫారం 6,7, 8 లకు సంబంధించి మంచి పురోగతి సాధించామని 572 దరఖాస్తులు మాత్రమే పెండింగ్లో ఉన్నాయని, వాటిని త్వరలో పరిష్కరిస్తామన్నారు. ఈ సంవత్సరం ముసాయిదా జాబితా ఓటర్ల జాబితా విడుదలైన అక్టోబర్ 27వ తేదీ నుండి ఇప్పటివరకు వచ్చిన 44,384 దరఖాస్తుల్లో 11,431 దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని వాటిని కూడా త్వరలో పరిష్కరిస్తామన్నారు. జిల్లాలో 18-19 సంవత్సరాల వయసు గల యువతీ యువకులను 30 వేల మందిని కొత్త ఓటర్లుగా చేర్పించేందుకు లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇటీవల కాలంలో ఓటరు నమోదు కార్యక్రమం పై పెద్ద ఎత్తున ప్రచార (స్వీప్)కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఈ నెల 2, 3 తేదీలలో ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలను నిర్వహించి నిర్ణీత లక్ష్యాన్ని సాధిస్తామన్నారు. ముసాయిదా ఓటర్ల జాబితాలో చేర్పులు మార్పులు తొలగింపులు చేయడం జరిగిందని మచిలీపట్నంలో ఓటర్లు వేరొక ప్రదేశానికి వెళ్లినందున అధిక శాతం తొలగింపులు ఉన్నాయన్నారు. ఒకే ఇంటిలో 10 మంది కంటే ఎక్కువ ఓటర్లు ఉన్న జాబితాను పరిశీలించామని, మొత్తం 49,755 మంది ఓటర్లకు గాను ఇంకా 312 మంది ఓటర్లకు సంబంధించి ప్రక్రియ పెండింగ్లో ఉందని వారి నుండి సంబంధిత పత్రాలు సేకరించి సత్వరమే పరిష్కరిస్తామన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స లో జిల్లా నుంచి డిఆర్ఓ పెద్ది రోజా, మచిలీపట్నం, గుడివాడ ఆర్డీవోలు ఎం వాణి, పద్మావతి కలెక్టరేట్ సమన్వయ తహసిల్దార్ సురేష్, కలెక్టరేట్ ఏవో రాధిక, డిటి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.



## బదిలీపై వెళ్తున్న ఎస్సై ధర్మరాజుని సన్మానించిన ఎంపీపీ

**జి.కొండూరు మేజర్ న్యూస్ :** జి.కొండూరు ఎంపీపీ కార్యాలయంలో ఎంపీపీ వేములకొండ లక్ష్మి తిరుపతమ్మ ఆధ్వర్యంలో జి.కొండూరు ఎస్సైగా విదులు నిర్వహిస్తున్న ధర్మరాజు బదిలీ అవ్వగా వీడ్కోలు సభ ఎర్పాటు చేసి ఆయన్ను ఘనంగా సత్కారించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వేములకొండ లక్ష్మి తిరుపతమ్మ మాట్లాడుతూ జి.కొండూరు ఎస్సైగా ధర్మరాజు బాధ్యతలు చేపట్టినప్పటి నుండి మండలంలో ఎక్కడా కూడా అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పతిష్ట చర్యలు తీసుకోని, ఎటువంటి సమస్య వచ్చిన నాయకులందరిని సమన్వయపరిచి ఇరు వర్గాలకు ఇబ్బంది లేకుండా సమస్యను పరిష్కారించేవారని, వారు మరిన్నో ఉన్నత బాధ్యతలు చెప్పట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మండల అరుణ, జడ్పీటీసీ మందా జక్రదరరావు, జి.కొండూరు మండల పార్టీ కన్వీనర్ లీలా శ్రీనివాస్ కేడీసీసీ బ్యాంక్ జిల్లా డైరెక్టర్ రవీంద్ర రాణా, మండల సచివాలయ కన్వీనర్ కాజా బ్రాహ్మయ్య, జి.కొండూరు సొసైటీ అధ్యక్షులు వేములకొండ రాంబాబు, కవులూరు సొసైటీ అధ్యక్షులు గొట్టుముక్కల ఓం కార్, సున్నంపాడు గ్రామ సర్పంచ్ దేశం సుధాకర్ రెడ్డి, కో అప్షన్ హుస్సేన్,జి. కొండూరు గ్రామ పార్టీ అధ్యక్షులు వేములకొండ విష్ణు, వేములకొండ సాంబయ్య,మరియన్న గ, మందా కాంతయ్య, బాజీ, శేఖర్, యేసు,ఎంపీడీఓ అనురాధ, ఎమ్మార్వో రోహిణి దేవి యు పి ఆర్ డి భారతి, పంచాయతీ కార్యదర్సులు, నాయకులు పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** ధాన్యం కొనుగోలులో రైతులకు ఏ విధమైన ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేయాలని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ అన్నారు. ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ హార్వెస్టర్ మిషన్తో హార్వెస్ట్ చేసిన రైతులు ఇప్పటికే ఇబ్బందులు ఎదుర్కొంటూ ఆందోళనకు గురౌతున్నారని, ధాన్యంలో తేమ 20 శాతం ఉంటే తీసుకోమని ఆర్.బి.కె లో చెబుతున్నారని, 17 శాతం మించి ఉంటే ఒక కేజి తగ్గించి తీసుకుంటున్నారని రైతులు చెబుతున్నారని మండలి అన్నారు. బంగాళాఖాతంలో వాయుగుండం ప్రభావంతో రైతులు అందరూ ఆందోళన చెందుతుంటే ఇటువంటి నిబంధనలతో రైతులను ఇబ్బందులకు గురి చేయడం సబబు కాదన్నారు. ధాన్యం ఆరబెట్టుకునే సౌకర్యం లేకుండా 20 శాతం తేమ ఉంటే ధాన్యం ఆరబెట్టాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచించడం సరికాదన్నారు. జిల్లా కలెక్టర్ నిబంధనలను సడలించాలి, ప్రభుత్వ మద్దతు ధరకే ఎటువంటి షరతులు లేకుండా రైతుల వద్ద ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని మండలి బుద్ధప్రసాద్ అన్నారు.

## రేపే రాయల్ సర్వీస్ ట్రస్ట్ స్కాలర్షిప్ మహోత్సవం

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** బొండాడ ఇంజనీరింగ్ లిమిటెడ్ హైదరాబాద్ వారి సౌజన్యంతో రాయల్ సర్వీస్ ట్రస్ట్ స్కాలర్షిప్ మహోత్సం ప్రతిభ గల విద్యార్థులకు చేయూతనందించేందుకు ఆర్థిక సహాయం 3 వ తేది ఆదివారం ఉదయం 10 గంటలకు ఎస్.బి.ఐ రోడ్డులోని ఏ1 పంక్షన్ హాల్లో అందచేయడం జరుగుతుందని ట్రస్ట్ చైర్మన్ పేటేటి పుల్లయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా చైర్మన్ అండ్ మేనేజింగ్ డ్రైరెక్టర్ బొండాడ రాఘవేంద్రరరావు, విశిష్ట అతిధు లుగా అవనిగడ్డ డిఎస్పీ మురళీకృష్ణ, అవనిగడ్డ తహశీల్దార్ ఎల్ శివరా మకృష్ణ పాల్గోని ప్రతిభ గల విద్యార్థులకు స్కాలర్ షిప్లు అందచేశారు.

17వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకటే, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999